ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం: ఫ్లాగ్ డే కార్యక్రమం



**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే, కార్యక్రమాల భాగంగా, పోలీస్ కమిషనర్ ఎస్ ఎం. విజయ్ కుమార్ ఆదేశానుసారం, జిల్లాలోని వివిధ పాఠశాలల్లో మరియు ఆన్లైన్ ద్వారా డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండాలి, అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించబడినాయి.ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులను పోలీస్ కమిషనర్ ఎస్ ఎం. విజయ్ కుమార్ అభినందించి, వారికి బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సిహెచ్ కుశాల్కర్, పోలీస్ అధికారులు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లెప్రసీ గుర్తింపు శిక్షణ కార్యక్రమం:

**డాక్టర్ ముఖేష్ మరియు:డాక్టర్ ఆంజనేయులు నాయక్ :**
**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



శిరివెళ్ళ:- స్థానిక మండల పరిధిలో మంగళవారం నాడుఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు లెప్రసీ సస్పెక్టెడ్ కేసెస్ క్యాంప్‌లో ఇంటింటి సర్వేను విజయవంతంగా నిర్వహించ డానికి కొన్ని కీలకమైన దశలు ఉన్నాయని:ఇంటింటి సర్వే దశలు ఆరోగ్య శాఖ సూచించిన "సస్పెక్ట్ కేస్" నిర్వచనం మేరకు స్పర్శ లేని రాగి మరియు తెల్లని మచ్చలు, చర్మం రంగు మారడం, స్పర్శ తగ్గిపోవడం వంటి లక్షణాలతో ఉన్నవారిని గుర్తించాలని. ఆశావర్కర్లు, హౌస్ టు హౌస్ విజిట్లు చేసి వ్యక్తిగతంగా ఇంటింటికి వెళ్లాలి.ప్రతి ఇంట్లోని సభ్యులను పరిశీలించాలనీ మరియు అనుమానితులు ఉంటే వారి వివరాలు నమోదు చేయాలి.గుర్తించిన.అనుమానితులకు ప్రత్యేక గుర్తింపు నెంబర్లు ఇవ్వాలని .సర్వే వివరాలు ప్రత్యేక ఫార్మాట్లలో నమోదు చేయాలి. అనుమానితులను స్థానిక ఆరోగ్య కేంద్రానికి పంపించి మెడికల్ ఆఫీసర్ ద్వారా నిర్ధారణ చేయాలిఈనెల 17వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఆశావర్కర్లు సర్వేలో కనుగొన్న అనుమానితుల సంఖ్యను అధికారి ద్వారా సమర్పించాలి భద్రతా సూచనలువ్యక్తిగత రక్షణ ఉత్పత్తులు (మ్యాస్క్, గ్లౌవ్స్) ఉపయోగించాలి.ప్రైవసీ మరియు గౌరవం పాటిస్తూ సమాచారాన్ని సేకరించాలి.గ్రామస్తులకుఅవగాహన ఇంటింటికి వెళ్లినపుడు లెప్రసీ పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని తెలియ జేయాలి. ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు మరియు చికిత్స సంపూర్ణంగా ఉచితం అని వివరించాలి.ఈ విధంగా సర్వేను వ్యవస్థబద్ధంగా, స్థానిక అధికారుల సమన్వయంతో నిర్వహించాలి అని తెలిపారు.

సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ కుష్టు నివారణ కార్యక్రమంలో భాగ ంగా దేశమంతా అనుమానిత కుష్టు వ్యాధిగ్రస్తులను సర్వే చేసే కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తుందని అనుమానిత వ్యాధిగ్రస్తులను ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని తెలిపారు. ప్రతి ఆశ అనుమానిత కుష్టువ్యాధి గ్రస్తులను పిహెచ్సికి ప్రతిరోజు రిపోర్ట్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ సరస్వతి సూపర్వైజర్ రవికుమార్ ఏఎన్ఎంలు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు వాలంటీర్లు పాల్గొన్నారు.

# మాస్ కాపీయింగ్ పాల్పడుతున్న శ్రీ వాసవి జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని రద్దు చేయాలి.

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేసు డిమాండ్.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా లో జరిగిన ప్రజాసమస్యల వేదిక లో చాగలమర్రి లోని శ్రీ వాసవి కళాశాల పైన %DRO% రామ్ నాయక్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది.ఫిర్యాదు చేసిన అనంతరం రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేసు మాట్లాడుతూ చాగలమర్రి లో మండల కేంద్రం లో శ్రీ వాసవి కళాశాల లో ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాన్ని తమ అధీనం లోకి తీసుకొని విద్యార్థుల కు మాస్ కాపీయింగ్ చేపిస్తూ విద్యార్థులు జీవితాలను నాశనం చేస్తున్నారని అన్నారు. అదేవిదంగా కాలేజీ యాజమాన్యం చాగలమర్రి మండలం లోని ప్రతి గ్రామానికి వెళ్లి విద్యార్థుల తల్లితండ్రులు తో మోసపురిత మాటలు చెప్పి మీ పిల్లలు ను మా కళాశాల లో చేర్పించండి మేము మాస్ కాపీంగ్ చేపించి పాస్ చేపిస్తాం అని చెప్పడం చాలా దుర్మార్గం అని ఆయన అన్నారు. అంతేకాకుండా తనిఖీ ఆఫీసర్ ల ను కూడ మమేకం చేసుకొని విద్యార్థుల కు చీటీలు ఇచ్చి మరి వ్రాపిస్తూ
వాళ్ళ జీవితాల్ని నాశనం చేస్తున్నారని అదేవిదంగా లక్షలు రూపాయలు విద్యార్థుల తల్లితండ్రులు నుండి దోచుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ విధమైన వ్యవహారాలు విద్యా కేంద్రం లో జరగడం, చాలా దురదృష్టం అని అన్నారు. ఇలాగైతే విద్యార్థుల చదివిన చదువులకు అర్థం లేదని వారు వాపోయారు. కాబట్టి వెంటనే చాగలమర్రి లో ని శ్రీ వాసవి జూనియర్ కళాశాల కు పరీక్ష కేంద్రాన్ని రద్దు చేసి విద్యార్థుల జీవితాల్ని కాపాడాలని జిల్లా విద్యాశాఖ అధికారులు ని కోరారు. గతం లో కూడా ఇంటర్ మీడియట్ బోర్డు లోని కంట్రోల్ ఆఫ్ ఎక్సమినేషన్ ఆఫీసర్ సైమన్ సార్ గారికి కళాశాల గుర్తింపు రద్దు చేసి విద్యార్థుల జీవితాల్ని కాపాడాలని ఇదే విషయం పైన ఫిర్యాదు చేయడం జరిగింది. కాబట్టి మరోసారి ఈ విషయాన్ని అధికారులు సీరియస్ గా తీసుకొని విచారణ చేపట్టి విద్యార్థుల కు న్యాయం చేయాలనీ బందెల ఓబులేసు అధికారులు ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో రియాజ్, సుంకన్న,నాయక్, లు పాల్గొన్నారు.

# మౌలానా అబుల్ కలాం సేవలు మరువలేనివి

**కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు**
**కరీంనగర్ ప్రతినిధి, ఉదయము న్యూస్**



మంగళవారం ఆయన జయంతి కార్యక్రమాన్ని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు.

వారి సేవలకు గుర్తుగా ఆయన జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా, మైనారిటీ సంక్షేమ దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశంలో ఆధునిక విద్యావ్యవస్థకు పునాదివేశారన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ యు జి సి, ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఐఐటి, ఏర్పాటు చేయించారన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే, మైనారిటీ సంక్షేమ అధికామైనారిటీ సంక్షేమ అధికారి, డీఆర్ఓ బి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# ఢిల్లీ బాంబు ఘటనలో కారకులైన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ పట్టణంలో ఆవాజ్ కమిటీ కార్యాలయంలో నిన్నటి దినం దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోట సమీపంలో బాంబు పేలుడు ఘటనలో 12 మంది మృతి చెందినారు మృతి చెందిన వారికి సంతాపం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షుడు పి,చాంద్ భాషా ,బద్వేల్ పట్టణ ఆవాజ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు,ఎస్ ,అబ్దుల్ సత్తార్ .ఎస్ అన్వర్ భాష ,లు మాట్లాడుతూ ఢిల్లీ లో బాంబు పేలుడుకు 12 మంది చనిపోయి 24 మంది తీవ్ర గాయాలు కావడం జరిగింది ఎర్రకోట సమీపంలో ఉన్న వ్యాపార దుకాణాలన్నీ ధ్వంసం అయినవి తీవ్ర నష్టము జరిగినది వారందరి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలి అలాగే మృతి చెందిన ఒక్కొక్క కుటుంబానికి రెండు కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలి ,ప్రమాదంలో గాయపడిన బాధితులకు కోటి రూపాయలు ఇవ్వాలి,సంఘటనలో షాపు యజమానులు వ్యాపార సంస్థలకు నష్టపరిహారము ఇవ్వాలి అని అన్నారు,బాంబు పేలుడు ఘటనకు కారకులైన ఉగ్రవాదులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉగ్రవాదులను పట్టుకొని కులం మతం అనే బేధం లేకుండా ఎంతటి వారైనా వారిని కఠినంగా శిక్షించాలి ఇలాంటి ఘటనలో దేశంలో ఎక్కడే గాని జరక్కుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి ఉగ్రవాదానికి అంతం చేయాలని అన్నారు ,ఇలాంటి ఘటనలకు భారతీయులందరూ ముక్తకంఠంతో ఖండించాలన్నారు ఈ కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు రహీం,కేబి రసూల్,ఖాజా గౌస్,అల్లాబకాష్ ,మహమ్మద్ అలీ, అబ్దుల్లా ,తదితరులు పాల్గొన్నారు

# సాగునీరు,స్థానిక సమస్యల పరిష్కారంకై సిపిఎం నిర్వహించే పోరాటాలకు మద్దత్తివ్వండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి ఆనంద్ బాబు.**
**తుగ్గలి:ఉదయం న్యూస్:**




సాగు,తాగు నీటి సమస్య మరియు స్థానిక సమస్యల పరిష్కారం కై సిపిఎం నిర్వహించే పోరాటాలకు మద్దతు నివ్వాలని తుగ్గలి మండలం లో 18,19 న నిర్వహించబోయే జీపు జాతను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి ఆనంద్ బాబు పిలుపునిచ్చారు.మంగళవారం తుగ్గలి మండల కేంద్రంలో ఉన్న పాత ఎమ్మార్వో కార్యాలయం వద్ద సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కమిటీ సభ్యులు రంగస్వామి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఆనంద్ బాబు,మండల కార్యదర్శి శ్రీరాములు,మండల నాయకులు భాస్కర్ రెడ్డి,కొండారెడ్డి, రంగరాజు మాట్లాడారు.మండలంలో ఉన్న 13 చెరువులకు హంద్రీనీవా ద్వారా చెరువులను నింపి,పంట కాలువలను తీయించి రైతులకు సాగునీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడంతో పాటు వైద్యశాలలో వసతులను మెరుగుపరచాలని రెగ్యులర్ వైద్యులను,తగిన ఔషధాలను కల్పించాలన్నారు.మండలంలోని గ్రామాల ప్రధాన రహదారులు గుంతలమయంగా ఉన్నాయని వాటి మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. కొత్తగా నిర్మిస్తున్న బంగారు గనుల ఫ్యాక్టరీ వద్ద స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని మండలంలో వలసలను నివారించేందుకు ఉపాధి పనులను నిరంతరంగా నిర్వహించాలని వారు కోరారు.మండలంలో ఉన్న అన్ని రకాల సమస్యల పరిష్కారం కోసం 18, 19న మండల వ్యాప్తంగా జీపు జాత కార్యక్రమాన్ని నిర్వహించి 20న పత్తికొండ ఆర్డిఓ కార్యాలయం ముందు మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,ఈ కార్యక్రమంలో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, గంగాధర్,ప్రజాసంఘాల నాయకులు వెంకట రాముడు,పెద్ద ఆంజినయ్య, గంగాపతి,కే వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఆపద ఆపద్బాంధవుడిగా , ఓ వారధిలా వారి సాధికారత నిరంతరం కృషి చేస్తా,,,

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**




మంగళవారం:-సోమవారం అనంతపురం జిల్లాలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో రాష్ట్ర దివ్యాంగుల సాధికారత ఫోరం (డి ఈ ఎఫ్) అధ్యక్షులు బీసీ నాగరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శివశంకర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం వెంకటేష్ మాట్లాడుతూ దివ్యాంగుల పై వివిధ రకాల దాడులు జరుగుతున్నవి, అలాగే కౌతాళం మండలం ,లో వెలిసిన పుణ్యక్షేత్రం శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయంలో మెయిన్ ప్రధానమైన ద్వారం నుంచి డైరెక్ట్ దర్శనం భాగ్యం కల్పించాలి మాట్లాడడం జరిగింది రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీరాములు వివిధ ప్రాంతాల నుంచి డి ఈ ఎఫ్ కార్యవర్గ సభ్యులు దివ్యంగుల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ జి, నారాయణ స్వామి గారిని యావత్తు దివ్యాంగుల సమాజానికి సంబంధించిన అనేక ఇబ్బందులు సమస్యలు మౌలిక సదుపాయాలు వసతులు, కల్పన ,హక్కులు, చట్టాలు, రాయితీ ,రిజర్వేషన్లు, బ్యాక్ లాంగ్ ,పోస్టులు భర్తీ మరియు అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు బేసిక్, ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశాలు ,5% రిజర్వేషన్ 2016దివ్యాంగుల చట్టాల అమలు సదరం బోర్డులోనీ సాంకేతిక సమస్యల పరిష్కారం కొత్త పెన్షన్లు స్కూటీలు ఇల్లు ఇంటి పట్టాలు పంపిణీ ఇలా మొదలైన ఎన్నో అనేక అంశాలను చైర్మన్ గారి దృష్టికి పరిష్కరించవలసిందిగా(డి ఈ ఎఫ్) తరుపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ దివ్యాంగుల ఆపద్బాంధవుడు ఓ వారధిలా వారి సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తానని దివ్యాంగులకు సంబంధించిన సామాజిక సంక్షేమ అభివృద్ధికి అంశాల సాధన కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి వారితో ఒప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఉత్సాహానికి ముస్తాబైన, హెన్నూరు స్వామి దర్గా

**హిందూ, ముస్లింల ఐక్యతే ఈ దర్గా ప్రత్యేకం**
**పటిష్ట భద్రత ఏర్పాటు చేసిన, సబ్ ఇన్స్పెక్టర్,నబిరసూల్**

**కర్నూల్ ,పత్తికొండ సబ్ ఎడిటర్ నూర్ :(ఉదయం న్యూస్)**



:-బొమ్మనహాళ్ మండల పరిధిలోని దర్గా హెరీన్నురు గ్రామంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన హెరీన్నూరు స్వామి వలి అల్లా వారి పురుషే షరీఫ్ ఉత్సవాలు ప్రతి ఏటా ఘనంగా హిందూ ముస్లింల ఐక్యతకు ప్రత్యేకంగా భారీ ఎత్తున ఉత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తారు,నేటి నుంచి ఉత్సవ కార్యక్రమాలు ఇలా :-దర్గా హెరీన్నూరు గ్రామంలో స్వామి వారి ఉత్సవాలు నేటి నుంచి 07 తేదీ నుండి 11వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ సభ్యులు తెలియజేశారు, ఇందులో భాగంగా 07 తేదీన గంధం, 08 తేదీన దీపారాధన,9వ తేదీన రెండవ దీపారాధన, 10 తేదీన ఊరుస్ షరీఫ్ (దేవుని సవారి),11 వ తేదీన జియారత్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు, ఈ ఉత్సవాల్లో భాగంగా అనంతపురం జిల్లాలో తో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, రాష్ట్రాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు ఆరాధ్య దైవం అయిన దర్గా వన్నూరువలి కొలవడానికి వస్తుంటారు, ఆ గ్రామానికి అంటూ ఒక ప్రత్యేకత వేరు:- ఈ దర్గాహెన్నూరు గ్రామంలో కొలువైన హెరీన్నూరుస్వామి దర్గా స్వామివారి మొక్కుల కొరకు, ఆ గ్రామంలో ఎటు చూసినా ఏ వ్యక్తిని పలకరించిన తమ బిడ్డలకు త్రాసులో ఉంచి అందుకు సమానంగా చక్కెర చదింపులు చేసి స్వామివారికి సమర్పిస్తారు, మరి ఆ గ్రామంలో దాదాపుగా 90 శాతం నుంచి 95 శాతం పైగా తమ తమ బిడ్డలకు హిందువులైన, మరియు ముస్లింలైన,వారు కూడా ఎక్కువగా వన్నూరుస్వామి, వంద్రప్ప, వన్నూరుసాబ్, వన్నూర్ వలి, వన్నప్ప, వంద్రయ్య, వన్నక్క, వనమ్మ,ఇటువంటి అక్షరాలతో స్వామి వారి పేర్లతో గ్రామంలో చాలావరకు పేర్లు పెట్టుకోవడం వారి ఆనవాయితీగా చెప్పుకోవచ్చు, పటిష్ట భద్రత ఏర్పాటు చేసిన ఎస్సై, నబిరసూల్: -ఇంత పెద్దగా దర్గాహెన్నూరు స్వామి వారి ఉరుసు ఉత్సవాల నిర్వహణలో భాగంగా స్వామీ వారి దర్గా వద్ద, మండల సబ్ ఇన్స్పెక్టర్ నబిరసూల్ వారి సిబ్బందితో కలిసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, అవాంఛనీయ ఘటన జరగకుండా ముందస్తుగా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు, అదేవిదంగా గ్రామ పెద్దలు, మరియు ప్రజా ప్రతినిధులు, అందరూ కలిసి స్వామీ వారి దర్శనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, వీధి దీపాలను, ఏర్పాటు చేశారు,

